## మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలి

అఖిలపక్ష కమిటీ నాయకులు



**ప్రజాపక్షం/అయిజ :** ఏప్రిల్ నెలలో ఉన్నటువంటి మహనీయుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్మన్/కమిషనర్/ఎఇలకు అఖిలపక్ష కమి టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో మహనీయులు ఏప్రిల్ 5 వ తేదిన బాబు జగ్జీవన్ రామ్, 11న మహాత్మా జ్యోతి భాపూలే, 14 న అంబేద్కర్ జయంతులు ఉన్నాయని వారి విగ్రహాలకు ప్రభుత్వ పరంగా రంగులు వేయించి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కమిటి నాయకులు దండోర సీనియర్ నాయకులు ఆంజనేయులు, సిటిపాడు సుధాకర్ గౌడు, అంజిబాబు, గుంతల శేఖర్‌బాబు, వేమయ్య,ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం కోనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురండి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/గద్వాల:** కొనుకోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తీసుకురావాలని అధనపు కలెక్టర్ (రె వెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యలయంలో వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ధాన్యం కొనుగో లు ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు లు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం ఆరబెట్టి తేమశాతం 17లోపు ఉం డాలని జిల్లాలో 62 వరిధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎఇఒలు ధాన్యాన్ని పరిశీలించి టోకెన్ (రశీదు) ఇవ్వాలని అన్నారు. క్వింటాకు మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2203 సాధారణ ధాన్యానికి 2183 రూ, చెల్లిస్తుందన్నారు. తూకం వేసిన తర్వాత రైతులు రశీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ నర్సింగ్‌రావు, జిల్లా ఎఒ గోవిందునాయక్ ఎఒలు ,కొనుగోలు ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/శాలిగౌరారం :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ రేఖల లక్ష్మయ్య, మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్ అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌తో పాటు తిరుమలరాయినిగూడెం, అడ్లూర్, మాదారం, ఊట్కూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిడిఒ, మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ్ర పరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్‌లు మొబైల్ నెంబర్‌ను కొనుగోలు కేంద్రంలోని నిర్వాహకులకు అందజేయాలన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో భైరవుని బండ, గురజాల, రామంజపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎపిఎం జానకి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ సిఇఒ నిమ్మల ఆంజనేయులు , ఏఈఓ శ్రవణ్ కుమార్ రెడ్డి , ప్యాక్స్ సిబ్బంది యారాల పద్మ , కర్నాటి శంకర్, చిలుకూరి సుమన్, హమాలీ సం ఘం అధ్యక్షులు బట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు శేఖర్, కార్యదర్శి నిమ్మల యాదయ్య పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ఐకెపి కేంద్రాలలో విక్రయించాలి

కోదాడ ఆర్‌డిఒ సూర్యనారాయణ



**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ ప్రభుత్వం యాసంగి పంట వరి ధాన్యం కొనేందుకు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్‌డిఒ సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను దళారులకు అమ్మకుండా ఐకెపి కేంద్రాలలో విక్రయించాలని, తేమ శాతం ఎక్కువగా ఉంటే ధాన్యంను అరబెట్టి మద్దతు ధర పొందాలన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఒ రమేష్ దీన్‌దయాల్, ఆర్ఐ రామారావు, సిఇఒ బసవయ్య, ఐకెపి నిర్వాహకులు సుందరయ్య, యల్లయ్య, ఎఇఒ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## ‘ఎ’ గ్రేడ్ ధాన్యంగా గుర్తించి కొనండి

రైతుల వినతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల వ్యాప్తంగా పండించిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా కొనుగోలు చేయాల ని కోరుతూ సోమవారం తహసీల్దార్ కా ర్యాలయంలో ఆర్ఐ వెంకట్ రెడ్డికి వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ మాట్లాడుతూ పోచంపల్లి మండల ప్రాంతాన్ని మూసి ప్రాంతం పేరుతో ధాన్యం బి గ్రేడ్‌గా ప్రభుత్వం కొనుగో లు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా బి గ్రేడ్‌గా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని కానీ పోచంపల్లిలో మాత్ర మే బి గ్రేడ్‌గా కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారని ఆ వేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలో క్వింటాకు రూ.500ల బోనస్ ఇ స్తామని చెప్పిన మాటను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల తదితరులు వారి వెంట ఉన్నారు.

# పంట నష్టం జరిగిన చోటే పరిహారం చెల్లించాలి

ప్రతి ఎకరానికి రూ.25 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

బిఆర్ఎస్ నేత కెటిఆర్

ముషంపల్లిలో రైతులకు పరామర్శ



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంటలు ఎండిపోతున్నాయి.. తాగునీరు దొరకని పరిస్థితి నెలకొన్నది.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామంలో రైతులు బోర్ల రాంరెడ్డి, గుండెబోయిన మల్లయ్యల ఎండిపోయిన పంట పొలాలు మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఎ గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతుల దుస్థితికి, అవస్థలకు చిహ్నంగా నిలిచిన బోర్ల రాంరెడ్డి దీన పరిస్థితి తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వంద సార్లు ప్రజలకు చెప్పారని, ముషంపల్లికి చెందిన రాంరెడ్డి బోర్లు వేసి వేసి బోర్ల రాంరెడ్డిగా మారారని గుర్తు చేశారు. వారి పరిస్థితులను తెలుసుకున్న తరువాత వారిని కలిసేందుకు ముషంపల్లికి రావడం జరిగిందని తెలియజేశారు. వారిని కలిసిన తరువాత గత పది సంవత్సరాలల్లో ఏరోజు తాగు, సాగునీటి కొరత రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే పంటలు ఎండిపోయి సాగునీరు దొరకని పరిస్థితి నెలకొందని చెప్పుకుంటున్నారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల్లో ఏనాడూ ఒక బోరు కూడా తెలంగాణలో వేసిన పరిస్థితి రాలేదని, గత నాలుగు నెలల్లోనే ఆరు బోర్లు వేసిన పరిస్థితి ఉందని రాంరెడ్డి చెప్పడం విశేషమన్నారు. తెలంగాణలో రైతాంగం పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి వంద పది రోజులు అవుతున్నా నీరు అందించలేని అసమర్థత పరిస్థితి దాపురించిందన్నారు. వారి అసమర్థతతోనే కెసిఆర్‌ను బదనామ్ చేయాలని దుర్మార్గపూరిత చిల్లర తాపత్రయంతో లక్షల మంది రైతుల పంటలను ఎండగట్టారని చెప్పుకొచ్చారు. ఎక్కడైతే పంటల నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం ఎందుకు రైతుల వద్దకు వెళ్లి పరామర్శించడం లేదని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఉద్యమనేత, మాజీ సిఎం కెసిఆర్ తన ఆరోగ్యం లెక్కచేయకుండా ఎర్రటెండలో మూడు జిల్లాలను పర్యటించి రైతులను పరామర్శించి రైతులకు ధైర్యం చెప్తున్నారన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామన్న రేవంత్ తక్షణమే రైతులకు రుణమాఫీ చేయనందున క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు 500 బోనస్ ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచైనా ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తెస్తామన్నారు. వారివెంట రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్‌పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, ఎంఎల్‌సి కోటిరెడ్డి, మాజీ ఎంఎల్ఎలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, భాస్కర్‌రావు, గాదరి కిషోర్, నోముల భగత్, అనిల్ కుమార్, చెరుకు సుధాకర్, రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, పల్లె రవి కుమార్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సైదిరెడ్డి, తదితరులున్నారు.



## ఎంఎల్ఎను కలిసిన ఎంపి అభ్యర్థి

**ప్రజాపక్షం/చిట్యాల(నకిరేకల్) :** కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశాన్ని అతని నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తన అభ్యర్థిత్వం కోసం సహకరించిన శాసనసభ్యుడి కిరణ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞలు తెలిపారు. ఎన్నికలలో తన విజయానికి కృషి చేయాలని కోరారు. సందర్భంగా కిరణ్‌కుమారెడ్డిని వీరేశం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టిపిసిసి మెనీఫెస్టో కమిటి సభ్యులు చామల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి వివరించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు, యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇదివరకే సమ్మర్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ప్రజలు తాగునీటి ఇబ్బందికి గురికాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, నల్లగొండ మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించామని ఉదయ సముద్రం రిజర్వాయర్‌కు ఇంకా తాగునీటి సరఫరా ఉన్నందున పట్టణానికి సైతం తాగునీటికీ ఇబ్బంది లేదని ఆమె తెలిపారు.అదే విధంగా జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇదివరకే ప్రారంభించడం జరిగిందని, అవసరమైన అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొ నుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కా న్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి పూర్ణచందర్, రెవె న్యూ ఆదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

మాక్‌పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఒలు, ఎపిఒలు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి తప్పిదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి (ఎస్‌సి) అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయి పిఒలు, ఎపిఒలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పనిచేయాలని సూచించారు. పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ ముగిసిన తర్వాత ఇవిఎంలు, సామాగ్రిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున తెల్లవారుజామున మొదట మాక్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అన్ని సరి చూసుకున్న తర్వాత సమయానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అసలు పోలింగ్ కార్యక్రమం ప్రారంభించాలని పేర్కొన్నారు. మొదట మాక్ పోలింగ్ నిర్వహిస్తే ఎదురయ్యే ఇబ్బందులు తెలుస్తాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా ముగిసేలా పనిచేసిన విధంగానే పార్లమెంటు ఎన్నికల్లో పనిచేయాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు, సందేహాలు వస్తే పై అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. సొంత నిర్ణయాలు తీసుకుని ఇబ్బందులు పడవద్దని తెలిపార రు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఇవిఎంలను జాగ్రత్తగా చూసుకుని క్లోజ్ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల తహసీల్దార్లు నరేందర్, రమేష్, రాజమణి, మాస్టర్ ట్రైనర్లు, పిఒలు, ఎపిఒలు తదితరులున్నారు.

## బూరా... నోరు అదుపులో పెట్టుకో

కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పెట్టుకుంటే డిపాజిట్లు దక్కవు

మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి బిజెపి భువనగిరి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య అవాక్కులు చవాక్కులు పేలడం మానుకోవాలని మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కోసం మం త్రి పదవి త్యాగం చేసిన చరిత్ర వెంకట్ రెడ్డిది అని, పార్లమెంట్లో తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేసిన చరిత్ర తనదని తెలిపారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. భువనగిరి ఎంపిగా పో టీ చేస్తున్న బూర నర్సయ్యపై వ్యక్తిగతంగా ఎలాంటి ద్వేషం లేదని చెప్పారు. కానీ ఇటీవల బూర నర్స య్య మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి అ నుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో బిజెపి పార్టీ లేదని, బిఆర్ఎస్ పార్టీ ఉండదని తెలిపారు. బూర నర్సయ్య కుల ప్రతిపాదికన రాజకీయాలు చేస్తున్నారని కాం గ్రెస్ పార్టీలో కూడా గౌడ సామాజిక వర్గ నాయకులు ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రజల కోసం పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి అధిష్టానం టికెట్ ఇచ్చిందని గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంటు సభ్యుడిగా పని చేసిన అనుభవంతో భువనగిరి ఎంపిగా పని చేసిన అనుభవంతో రాబో యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ, భువనగిరి ఎంపి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ ఎంపిపి తాడూరు వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల విధులపై సంపూర్ణ అవగాహన అవసరం

జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** ఎన్నికల విధులలో ఇవిఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను1052 ప్రిసైడింగ్ అధికారులకు, 1054 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పిఒ, ఎపిఒ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఇవిఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని సూచించారు. ఫారములు, కవర్స్, మెటీరియల్స్, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై అవగాహన పొందాలని చెప్పారు. పోలింగుకు ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్‌పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం 7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓటపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. క్షణా కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జడ్‌పిసిఇఒ ఎన్.శోభారాణి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## వీగిపోయిన అవిశ్వాసం

పంతం నెగ్గించుకున్న నారాయణపురం ఎంపిపి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఎంపిపిపై సోమవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు చౌటుప్పల్ ఆర్‌డిఒ శేఖర్ రెడ్డి ప్రకటించారు. మండలంలో మొత్తం 13 మంది ఎంపిటిసిలకు గాను ఇటీవల సిపిఎం పార్టీకి చెందిన ఎంపిటిసి మరణించడంతో 12 మంది ఎంపిటిసిలు ఉన్నారు. సోమవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మానానికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది ఎంపిటిసిలు హాజరు కావడంతో సరిపడా 9 మంది ఎంపిటిసిలు లేకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఆర్‌డిఒ ప్రకటించారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎంపిపి గుత్తా ఉమాదేవి తిరిగి ఎంపిపిగా కొనసాగనున్నారు. అయితే దీనిపై బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. చనిపోయిన వ్యక్తిని కూడా పరిగణలోకి ఎలా తీసుకుంటారు అంటూ బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిఒలతో/పాటు ఆ పార్టీ నాయకులు ఎంపిడిఒ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఆర్‌డిఒ వాహనాన్ని అడ్డుకొని అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు అంటూ ఆరోపించారు. 8 మంది ఎంపిటిసి సభ్యులతో కోరం సరిపోతుందని గతంలో చెప్పిన ఆర్‌డిఒ ఇప్పుడు 9 మంది ఉండాలని ఎలా అంటారని బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు ఆరోపిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆందోళనలతో కాసేపు ఎంపిడిఒ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆర్‌డిఒ వాహనానికి అడ్డు తగిలిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు తప్పించి వాహనాన్ని పంపించేశారు. దీంతో కార్యాలయం ముందే బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలతోపాటు నాయకులు, కార్యకర్తలు బైఠాయించారు. అవిశ్వాస తీర్మానం కాపీపై బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు ఎలాంటి సంతకాలు చేయలేదని చెప్తున్నారు.

## కార్మికుల సంక్షేమానికి అండగా కాంగ్రెస్

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డివిజన్ తాపీ పనివాళ్ల సంఘ కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంజనీర్లు ప్లాన్ మాత్రమే ఇస్తారు. వాటిని ఆచరణలోకి తెచ్చి సుందరమైన భవనాలు నిర్మించేది కార్మికులు వారే నిజమైన ఇంజనీర్లు అని అన్నారు. గృహ యాజమానుల మన్ననలు పొందేలా నాణ్యతతో కూడిన ప్రమాణాలు పాటిస్తూ భవనాలు నిర్మించాలన్నారు. కష్టపడే ప్రతి కార్మికునికి ఎళ్లవేళలా సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. సంఘాలకు అతీతంగా కార్మికులందరు కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కుటుంబాలకు, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అనంతరం డివిజన్ తాపీ పనివారాల సంఘం నూతన అధ్యక్షులుగా వల్దాస్ శ్రీను, గౌరవ అధ్యక్షులుగా గుత్తి నగేష్; ఉపాధ్యక్షులుగా ఇరువదిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కోట శ్రావణ్, సహాయ కార్యదర్శిగా కుంచం రవి, కోశాధికారిగా పొలగాని బిక్షంగౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.




## అవాంతరాలు లేకుండా ఎన్నికలు నిర్వహించాలి

అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర



**ప్రజాపక్షం/చిట్యాల(నకిరేకల్) :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత పోలింగ్ అధికారులపై ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని పోలింగ్ అధికారులకు సోమవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించినా సజావుగా ఎన్నికలు జరగడంలో పోలింగ్ అధికారుల పాత్ర ప్రధానమైనదన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి అయిపోయేంత వరకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, కావల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఏవైనా అనుమానాలు తలెత్తుతే వెంటనే పై అధికారులను సంప్రదించాలని పూర్ణచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గంలోని అన్ని మండలాల విద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది




ప్రజాపక్షం/గజ్వేల్ : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, సమాజాన్ని సంఘటిత పరిచే శక్తి కూడా వారికే ఉంటుందని వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్ర అధ్యక్షులు దాచేపల్లి వెంకటకృష్ణా రావు, మాజీ ఎంపీపీ నిమ్మ రంగారెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శశిధరశర్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఖరీముద్దీన్ పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం నెంటూరు ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నూక లింగ మూర్తి ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమానికి హాజరై వారు ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే గురువులు అంకిత భావం, క్రమ శిక్షణతో కూడిన చక్కటి విద్యంనదిస్తుండగా, సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు మంచి భవిష్యత్తు పొందుతున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం కనకరాజు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయ సంఘ నేతలు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పర్వతం నర్సయ్య, చంద్రారెడ్డి, మల్లికార్జున్, యాదగిరి, రాములు, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీపీ లతా రమేష్‌గౌడ్, ఎంపిటిసి షాదుల్లాగౌడ్, ప్రభాకర్‌గుప్త, రాఘవరెడ్డి, గోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపసర్పంచులు కొండల్‌గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అవగాహన

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : ఎన్నికల నియమావళిపై అవగాహన అవసరమని ఏఆర్ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. లోక్‌సభ సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా 15 వరంగల్ పార్లమెంట్ నియోజవర్గం పరిధిలోని 106..వరంగల్ తూర్పుకు చెందిన పిఓ/ఏపిఓలకు సోమవారం ఎల్‌బి కళాశాలలో ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రాన్ని ఏఆర్ఓ క్షేత్ర స్థాయిలో సందర్శించి కొనసాగుతున్న శిక్షణ తీరును పరిశీలించి తగు చర్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన మార్గ నిర్దేశనం మేరకు శిక్షణ అందజేయడం జరుగుతుందని, శిక్షణార్థులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మాస్టర్ ట్రైనర్లను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల ప్రొసీజర్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలింగ్ సమయంలో నిర్వహించాల్సిన విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్‌రెడ్డి, జెడి బాలకృష్ణ, తహసీల్దారులు ఇక్బాల్, నాగేశ్వర్‌రావుతో పాటు మాస్టర్ ట్రైనీలు సందీప్‌కుమార్, కృష్ణ, కనకయ్య, వాసు, నాగరాజు, శ్రావణ్‌కుమార్, ఐటి మేనేజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆఫర్ వస్తువులపై బిల్లుల మోత



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వి మార్ట్‌లో వినియోగదారులపై నిలువు దోపిడీ చేస్తున్నారు. అన్ని వస్తువులు ఒకే చోట దొరుకుతున్నాయి కదా అని సూపర్ మార్కెట్ వస్తే విమార్ట్ యాజమాన్యం ఆఫర్ వస్తువులపై చార్జీల మోత మోయిస్తూ మోసం చేస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఆఫర్ వస్తువులను విడివిడిగా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే విషయంపై యాజమాన్యాన్ని ప్రశ్నించగా సిబ్బంది తప్పిదం వల్ల జరిగిందని యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినియోగదారులు వాపోయారు. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగిన యాజమాన్యం ప్రవర్తనలో మార్పు రాకపోవడం గమనార్హం. సంబంధిత జిల్లా అధికారులు వి మార్ట్ చేస్తున్న మోసాలను అరికట్టి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు విజ్ఞప్తి చేశారు

## 'వరి వేస్తే ఉరి' అన్న కెసిఆర్ రైతులకు పరామర్శ విడ్డూరం: కొమ్మూరి



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : వరి వేస్తే ఉరి అంటు చట్టాలు చేసిన కెసిఆర్ రైతుల్ని పరామర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జనగామలో మాట్లాడుతూ వరి వేస్తే ఉరి అంటు చట్టాలు చేసిన కేసీఆర్ మరిచి పోయి రైతుల్ని పరామర్శిస్తున్నాడన్నారు. ఈ కరువుకు బిఆర్ఎస్ పాలననే కారణమన్నారు. వర్షాలు కురవక పోవడం గోదావరిలోనే నీటి మట్టం పడిపోయిన విషయం కళ్లకు కనిపించడం లేదా అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు రైతు వ్యతిరేక చట్టాలు చేస్తుంటే వాటికి మద్దతు పలికిన కేసీఆర్ ఇప్పుడు రైతుల్ని పరమార్శించడం సిగ్గు చేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారిలో ఒక్కరినైనా పరామర్శించారా అంటు ప్రశ్నిం చారు. పదేండ్లుగా ఫాం హౌస్‌కు పరిమితమైన నీవు ఇప్పుడు రైతుల వద్దకు వెళ్లి రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే రైతులు నమ్మడానికి సిద్దంగా లేరన్నా రు. జనగామ చైతన్యవంతమైన జిల్లాఅని ఇక్కడి ప్రజలు, రైతులు నీ మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు.

### కొమ్మూరిని కలిసిన చామల

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కలిశారు. ప్రతాప్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో కద్బంది ప్రణాళికతో పనిచేయించి జనగామ నుండి అత్యధిక మెజార్టీ వచ్చే చూడాలని కోరారు. ఈ సందర్భంగా శామల కిరన్ కుమార్‌రెడ్డికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటుహక్కు వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు : కలెక్టర్

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః ఈ నెల మూడో తేది నుండి 30వ తేది వరకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 3 నుండి 30 వ తేది వరకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమ వారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ,మండల ప్రత్యేకాధికారులు ఎన్నికలు నోడల్ అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా శత శాతం పోలింగ్ జరిగేలా ఈ కార్యక్రమాలు రూపొందించిన్నట్టు తెలిపారు. కలెక్టరేట్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్వీప్ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఓటరు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించనట్లు జిల్లా ఎన్నికల అదికారి క్రాంతి వల్లూరి క్రాంతి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి స్వీప్ నోడల్ అధికారి జగదీరెడ్డి ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దతుధర ఇచ్చేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : యాసంగి వడ్లు కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పౌర సరఫరాలు, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు. ఈ నెల 10వ వరకు నిర్దేశించిన మేర అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేందుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దతు దరకంటే తక్కువకు కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనలు కొరకు పౌర సరఫరాలశాఖ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయ దానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం రాఘవేందర్, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు పార్లమెంట్ ఎన్నికల సమావేశం

మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన నోడల్ అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్, అటవీ, ఆబ్కారీ, ఆదాయపు పన్ను శాఖ అధికారులతో పాటు స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్, సెక్టార్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు సమీక్షా సమావేశానికి అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావా కావాలని తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపు. లేదని, సమావేశానికి గైర్హాజరైతే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఏటూరునాగారం ఆకులవారి గణపురంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌జితో కలిసి ప్రారంభించారు. ఏటూరునాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలుపై శిక్షణ తరగతుల కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతి, డిపిఓ విజయ్‌చంద్ర, డిసిఓ సర్దార్‌సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, ఎంఆర్‌ఓ జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ఎండ తీవ్రతకు జాగ్రత్త పడాలి

వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్త పడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి వడదెబ్బ నుంచి రక్షించుకుందాం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశాలలో కార్మికులు తరచూ తాగునీరు సేవించాలని, కార్మికులు నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. మహిళలు, వృద్ధులు అవసరం మేరకే బయటకు రావాలని, వీలైనంతవరకు ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే 108కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి ఆలెం అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : ఎండతీవ్రత రోజురోజుకు పెరిగిపోతుందని, ప్రజలు వడదెబ్బ తగలకుంగా జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎండతీవ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండ తీవ్రతత ఎక్కువగా ఉండడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కొల్పోవడం, మూత్రము గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మార్క స్థితిలోకి వెళ్లే లక్షణాలు కనిపిస్తాయి. వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి, శరీరాన్ని చల్లని నీటితో తడిపిన గుడ్డతో తూడవాలన్నారు. ఎండదెబ్బ తగిలిన వారికి ఉప్పుతో కలిపిన మజ్జిగ, చల్లని కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించి సత్వర చర్యలు కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించి ప్రథమ చికిత్స చేసిన తర్వాత దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలన్నారు. వడదెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగరాదని, తప్పని పరిస్థితుల్లోనే బయటకు రావాలని సూచించారు. పిల్లలు, వృద్దులు అనారోగ్యంతో బాధపడే వారు వేసవికాలంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో, గ్రామపంచాయతీలలో ఉచితంగా ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవికాలంలో వచ్చే చర్మవ్యాధులకు దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకోని తగిన చికిత్సలు చేయించుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెస్పాండ్ టీములను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, 118ఆరోగ్య ఉప కేంద్రాలలో రెస్పాండ్ టీమ్‌లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ గోపాల్‌రావు, డిప్యూటి డెమో అనిల్‌కుమార్, ఏపిడమిక్ సెల్ రెస్పాండ్ టిం క్రాంతికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన అంతం

### ఎంఎల్ఎ వివేక్ వెంకటస్వామి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : తెలంగాణలో రాక్షస పాలనను అంతమొందించి ప్రజలు ప్రజాపాలన కోరుకున్నారని చెన్నూరు ఎంఎల్ఎ గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలంలోని పీర్లపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని, కేవలం ఒక కల్వకుంట్ల కుటుంబ ఆధీనంలోనే పరిపాలన సాగిందన్నారు. సరైన సమయంలో రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌కు తగిన ముద్ది చెప్పారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాటం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పని చేసి 16 పార్లమెంట్ స్థానాలు గెలిచే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. మతం పేరుతో కులాల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపిని కనుమరుగు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, ధర్మారం మాజీ సర్పంచ్ మల్లేశం, నాయకులు మల్లికార్జునరెడ్డి, పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కళాకారులను ఆదుకుంటాం

### ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు

ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ : జిల్లాలోని కళాకారులను అన్నివిధాల ఆదుకుంటామని ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్టిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దొడ్డ శ్రీనివాస్, రేణిగుంట్ల చందర్ ఆధ్వర్యంలో పలువురు ఆర్టిస్టులు ఎమ్మెల్యేను కలిసి ఎమ్మెల్యే చిత్రపటాన్ని అందజేశారు. జిల్లాలోని కళాకారులను ఆదుకోవాలని వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ, అంగన్వాడి, ఫారెస్ట్, వైద్యశాఖ తదితర శాఖలకు చెందిన పెయింటింగ్ పనులను కాంట్రాక్టులకు కాకుండా స్థానిక ఆర్టిస్టులకు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన పెయింటింగ్‌లను స్థానిక ఆర్టిస్టులకే ఇవ్వాలని కోరారు. భవిష్యత్తు తరాలకు చిత్రకళాకారుల నైపుణ్యతను తెలియపరచేందుకు జిల్లా కేంద్రంలో ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని నిరుపేద ఆర్టిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో తిరుణహరి శ్రీనివాస్, గుర్రం చందు, రామ్మోహనచారి, మొలుగూరి రాజు, గడ్డం తిరుమలేష్, అశోక్ చారి, అందె కుమార్, శంకర్, దుబ్యాల రాజు, ప్రవీణ్ కుమార్, దూడపాక రమేష్, రాజు, రాంబాబు, రాజు, పుట్టకొక్కుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు

### వర్ధన్నపేట ఎంఎల్ఎ కెఆర్ నాగరాజు



ప్రజాపక్షం/హసన్‌పర్తి : అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎంఎల్ఎ కెఆర్ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గిన్నారపు సుగుణ కాంగ్రెస్ సొంత గూటికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆహ్వానించి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సుగుణ మాట్లాడుతూ 2013లో కాంగ్రెస్ నుంచి ఎంపీటీసీగా గెలిచి నాటి పరిస్థితుల దృష్ట్యా బీఆర్ఎస్‌లో చేరానన్నారు. తిరిగి సొంత పార్టీ కాంగ్రెస్‌లో చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యకర్తలను అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత 50 ఏళ్లు నుంచి తమ కుటుంబ కాంగ్రెస్‌లో ఉండి కష్ట నష్టాలను ఎదుర్కొందన్నారు. వీరితో హసన్‌పర్తి సీపీఎం మాజీ మండల కార్యదర్శి గిన్నారపు రోహిత్, గిన్నారపు రాజు, గిన్నారపు రవి, గిన్నారపు రాజుబాబు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకల కృష్ణారెడ్డి, నద్దునూరి చేరాలు, జంపాల ఉపేందర్, బాషబోయిన రాజయ్య, తోకల విగ్నేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : జిలాలో వరి ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలన్నారు. హవేలీ ఘనపూర్ మండలంలోని కొత్తపల్లి, రాజాపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు, రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపునిచ్చారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సామూహిక ఇఫ్తార్‌లతో మతసామరస్యం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ్



ప్రజపక్షం/జహీరాబాద్ : సామూహిక ఇఫ్తార్లతో మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉందని, కొందరు రాజకీయ స్వార్థంతో మతల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సోమవారం సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి జహీరాబాద్ పట్టణంలోని ఫ్రండ్స్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్‌అలీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం నాయకులకు, పార్టీ శ్రేణులను మంత్రి, ఇంచార్జ్ చంద్రశేఖర్ ఖార్జురా పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని నెల రోజులపాటు ముస్లిం సోదర సోదరీమణులు కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటారని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, కొందరు తమ స్వార్థంతో రాజకీయ లబ్ది కోసం మతల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ డా.ఆగం చంద్రశేఖర్, రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆగం సాయి చరణ్, నాయకలు ఉజ్వల్ రెడ్డి, జడ్పిటిసిలు గురుగబాయి రాందాస్, నాగిశెట్టి, ఎంపిపిలు దేవదాస్, శ్రీమతి మాధవి, ప్రియాంక గుండా రెడ్డి, టిపిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బ్యాగారి రచయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు కండెం నర్సింలు, నాయకులు పి నర్సింహారెడ్డి, రామలింగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ మాక్సుద్ అలీ, హన్మంత్ రావు, మొహమ్మద్ ఆర్షద్ అలీ, శంషీర్ అలీ, సయ్యద్ రియాజ్, చంద్రశేఖర్ రెడ్డి, బాబా పటేల్, న్యాయవాది గోపాల్, వైస్ ఎంపిపి మొహమ్మద్ గౌసొద్దీన్, మొహమ్మద్ రఫియోద్దీన్ న్యాల్కల్, ఖాజా మియా, మనియర్‌పల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు తలెత్తొద్దు

### కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు తలెత్తొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ కొనుగోలు కమిటీలు, సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తప్పక నిబంధనలు పాటించాలన్నారు. వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, గన్ని బ్యాగులు సమకూర్చుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది, నిర్వాహకులు చూడాలన్నారు. తాగునీరు, నీడ షెడ్లు, టెంట్లు కుర్చీలు తదితర మౌళిక సదుపాయలు కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఏదైరా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ రోజారాణి, డిఏఓ వినోద్‌కుమార్, డిఆర్‌డిఓ మొగులప్ప, డిఎంఓ నరేందర్ రెడ్డి, డిఎం సిఎస్ ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బమ్మెర పోతన పనుల పరిశీలన

పాలకుర్తి: మండలంలోని బమ్మెర పోతన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హుస్సేన్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య



**ప్రజాపక్షం/తిర్యాణి :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని ఆసిఫాబాద్ డిఎస్‌పి పంతటి సదయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తలండి, పెరకపల్లి నాయకపు గూడా గ్రామాల నుండి కొమరం భీం చౌరస్తా వరకు కేంద్ర సిఆర్‌పిఎఫ్ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ రాకేష్ జెండా ఊపి పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించారు. అనంతరం తిర్యాణి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి సదయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకులోను కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగే విధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన తిర్యాణి మండలంలో ఒకప్పుడు నక్సలైట్లు అభివృద్ధి నిరోధకులుగా ఉండేవారని ఇప్పుడు వాళ్ళ ఉనికి లేదని తెలిపారు. భవిష్యత్తులో కూడా నక్సలైట్ల సమస్య పునరావృతం కాకుండా పోలీసులు ప్రజలు కలిసికట్టుగా ఉండి మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ రాకేష్, సిఆర్‌పిఎఫ్ ఇన్స్పెక్టర్ బద్రి ప్రసాద్, తిర్యాణి ఎస్ఐ సిహెచ్. రమేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. మొదట ధర్మపురి ఇలవేల్పు లక్ష్మీ నృసింహస్వామిని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. అనంతరం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో వందలాది మంది కార్యకర్తల కోలాహలం మధ్య భారీ కేకు కోసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉన్నానని, సేవచేసే భాగ్యం కల్గించాలని భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ (ధర్మపురి),ముస్కు నిశాంత్ రెడ్డి (గొల్లపెల్లి), శైలేందర్ రెడ్డి (వెల్గటూర్) పురపాలక కౌన్సిలర్లు నాగలక్ష్మి, సంతోషి,పద్మ,అరుణ,నాయకులు వేముల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటకు కొండ మైసమ్మ దీవెనలు ఎల్లప్పుడు ఉండాలి

ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/కోనరావుపేట :** కొండ మైసమ్మ దీవెనలు కోనరావుపేట ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో అన్ని కుల సంఘాలు గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొండ మైసమ్మ వేడుకలకు ప్రభుత్వ విప్ వేములవాడ ఆది శ్రీనివాస్ హజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కులు తీర్చుకుని కొండ మైసమ్మ దీవెనలు కోనరావుపేట ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడిపంటలు పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, తాళ్లపల్లి ప్రభాకర్, గొట్టె రుక్మిణి, చందనగిరి గోపాల్, జింక వెంకటి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

జిల్లా ఎస్‌పి సనప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/ మెట్ పల్లి :** పట్టణంలో పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన వెంటన స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ రూట్ మార్చ్‌లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలిస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గత ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై రౌడి షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండొవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమామహేశ్వర రావు, సిఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో పర్యావరణ పరిరక్షణపై కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్, శ్రీ గ్రీన్ వర్క్ ప్రైవేట్ లిమిటేడ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాలపై జరిగే అనర్థాలపై సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ప్లాస్టిక్‌తో పర్యావరణానికి పెనుముప్పు వాటిలే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు.

## పన్ను వసూళ్ళలో ఎల్లారెడ్డిపేట టాప్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఆస్తిపన్ను వసూళులో రాజన్నసిరిసిల్లా ఎల్లారెడ్డిపేట అగ్రగామిగా ఉందని డీఎల్‌పీవో మల్లికార్జున్ మండలంలోని కార్యదర్శులు దేవరాజు,గొల్లపల్లి రామకృష్ణ ను అభినందించారు.వార్షిక పన్ను మార్చి 2024 నాటికి వివిధ గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న గ్రామలలో ఎల్లారెడ్డిపేట మండలం అగ్రస్థానంలో నిలిచిందని ఇదే స్పూర్తి వచ్చే సంవత్సరంలో కూడా ముందుండాలని ప్రజలు సకాలంలో చెల్లించే ఆస్తిపన్ను వసూళులో ముందుండాలని జిల్లా అధికారి కార్యదర్శులను కోరారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనే నలభై లక్షలకు ముప్పై ఎనిమిది లక్షలు వసూలు అయినట్లు నివేదికలో వెల్లడైంది.జిల్లా అధికారి వెంట ఎల్లారెడ్డిపేట పంచాయితీ అధికారి వాజిర్ అహ్మద్ కార్యదర్శిలు ఉన్నారు.

# కెసిఆర్ పంట నష్ట పరిహారం డిమాండ్ హాస్యాస్పదం

నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి పదివేల పరిహారం అందిస్తామని సాగు నీటి ఎద్దడి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని కేసిఆర్ అనాలోచిత చర్యలతో రాష్ట్రం అప్పుల ఉబిలోకి నెట్టారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని కెసిఆర్ మాకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రు.10 వేలు అందిస్తామని, పదేళ్ల కాలంలో ఏనాడైనా రైతులను ఆదుకోవాలని ఆలోచన కలిగిందా అని కెసిఆర్ ను నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తులో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవడానికి పంటల బీమా పథకం అమలు చేస్తామని తెలిపారు. రైతులు చెల్లించే భీమా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. రుణ మాఫీ ఏమైంది అని కెసిఆర్ అడగడం హాస్యాస్పదం. కెసిఆర్ గడిచిన ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు. పంట రుణాలు ప్రభుత్వమే పుచి కత్తుగా ఉండి, ఖరీఫ్ నుండి యదావిధిగా పంట రుణాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రాజెక్టులోని నీటిని చివరి బొట్టు వరకు నీటిని అందించి, పంటలను కాపాడేందుకు కృషి చేస్తామని అన్నారు. కెసిఆర్ పాలనలో మూడు కుంభకోణాలు రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టాయి. భగీరథ గురించి మాట్లాడేందుకు కెసిఆర్ సిగ్గు పడాలి. కాళేశ్వరం రీ డిజైనింగ్ పేరిట కమిషన్ల కక్కుర్తి తో 1,20,000 కోట్లకు పెంచారు. నాణ్యతగా నిర్మాణం జరిగితే మేడి గడ్డ కుంగిపోయేది కాదు దీనికి కెసిఆరే బాధ్యత వహించాలి అని అన్నారు. రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. రైతులకు రుణ మాఫీ చేస్తే సోమరిపోతు అవుతాడని చెప్పిన బిజెపి నాయకులు వ్యాపారస్తులకు రుణాలు మాఫీ చేస్తే సోమరిపోతులు కారా అని నిలదీశారు. అనంతరం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయి అని జగిత్యాల జిల్లాకు గానీ సాగు నీటికి, తాగు నీటి కి ఒక్క ప్రాజెక్ట్ తీసుకువచ్చారా ధర్మపురి నియోజక వర్గ సమస్యల కోసం కొప్పుల ఈశ్వర్ ఎనాడైనా కెసిఆర్ దగ్గరికి వెళ్ళావా అని ప్రశ్నించారు. రిజర్వాయర్ ఏర్పాటు చేస్తాం అని చెప్పిన హామీ ఏమైంది నిలదీశారు. నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యలు పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డిని మూడు నెలల్లో ముప్పైసార్లు కలిశామని కొప్పుల దీక్షను ఎవరు నమ్మరు. కెసిఆర్ కు రాజకీయంగా ఉపాంధించిన కరీంనగర్‌కు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. రైతులను రైస్ మిల్లర్లు దోపిడీ చేస్తున్నా పట్టించుకోని ఈశ్వర్ రైతుల గురించి మాట్లాడం హాస్యాస్పదం. కపట ప్రేమ, కొప్పుల ఈశ్వర్ ధోరణిని ఖండిస్తున్నాం. శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం అని లక్ష్మణ్ కుమార్ అన్నారు.

**ఘనంగా లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు...**

నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి లక్ష్మణ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరా భవన్ లో కేక్ కట్ చేసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షల వెల్లువెత్తాయి.

# కడియం వెళ్లిపోయాకే కారులో జోష్

బిజెపి, కాంగ్రెస్ దొందూ దొందే

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** తెలంగాణ మాజీ మంత్రి కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య బిఆర్‌ఎస్‌ను వీడిన తరువాత కారులో కొత్త జోష్ వచ్చిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తిలోని కెఎల్‌ఎన్ ఫంక్షన్ హాలులో వరంగల్ పార్లమెంటు బిఆర్‌ఎస్ విస్తత స్థాయి సమావేశానికి హాజరైన హరీష్‌రావు కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కడియం శ్రీహరి కూతురు కావ్యకు టికెట్ ఇచ్చినా.. బిఆర్‌ఎస్ పార్టీకి ఆయన ద్రోహం చేశారన్నారు. బిఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని గతంలో లంకె బిందెల దొంగతో పోల్చిన కడియం శ్రీహరి ఇప్పుడు అదే రేవంత్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పించుకున్నారని విమర్శించారు. ఇంతగా దిగజారడం అవసరమా అని కడియంను ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎంఎల్‌ఎ తన్నీరు హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలుకు వీలుకాని ఆరు గ్యారంటీల పేరుతో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్‌ఎస్‌లో రాజ భోగాలు అనుభవించి వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరి నైతిక విలువలు లేని వ్యక్తి అని దుయ్యబట్టారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.

**కడియం శ్రీహరికి టికెట్ ఇప్పించింది నేనే.. : ఎర్రబెల్లి**

టిడిపి నుంచి కడియం శ్రీహరికి ఎంఎల్‌ఎ టికెట్, మంత్రి పదవి ఇచ్చింది తానేనంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత, ఉమ్మడి ఎపి మాజీ సిఎం ఎన్‌టి రామారావు కడియంకు ఎంఎల్‌ఎ టికెట్ ఇవ్వకున్నా తాను బతిమిలాడి టికెట్ ఇప్పించానన్నారు. ఆపై కుల ప్రాతిపదికన తనకు మంత్రి పదవి రాకపోతే కడియం శ్రీహరికి మంత్రి పదవి ఇప్పించానన్నారు. కడియం శ్రీహరి కూతురు కావ్యకు వరంగల్ ఎంపి టికెట్ ఇస్తే బిఆర్‌ఎస్ మూడోస్థానంలో ఉంటుందని తాను ముందే చెప్పానన్నారు. కడియం శ్రీహరి పార్టీ మారే పరిస్థితి ఉందని హరీష్‌రావుతో తనతో అన్నారని ఈ సందర్భంగా దయాకర్‌రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంఎల్‌సిలు బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సిరికొండ మధుసూదనచారి, మాజీ చీఫ్ విప్ వినయ భస్కర్, మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమయారెడ్డి, నన్నపునేని నరేందర్,వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు, ఇవిఎం యంత్రాలపై అవగాహన

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్/నిర్మల్ రూరల్ :** పోలింగ్ విధులు, ఇవిఎం యంత్రాల పని తీరుపై పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సెన్ థామస్ పాఠశాలలో అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహించిన శిక్షనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పిఒ, ఎపిఒ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని సూచించారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ బి.శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి శిక్షణ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా విద్యాశాఖ అధికారి, శిక్షణల నోడల్ అధికారి రవిందర్ రెడ్డి, డిఆర్ఒ భుజంగ్ రావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

**తాగునిటీ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్రాగునిటీ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని రవింద్రనగర్ తండాను ఆయన సందర్శించారు. ఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి నీటి సౌకర్యాలు, తండాలో నిరంతరాయ విద్యుత్ సరఫరా సక్రమంగా జరుగుతున్నదీ లేనిది తండా వాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలని, పైప్ లైన్‌లో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తక్షనమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా తండాలో ముందు జాగ్రత్త చర్యగా వేసిన నూతన బోర్వెల్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి.పీ.ఓ శ్రీనివాస్,ఆర్ డబ్ల్యూఎస్ సందీప్,ఎంపిఓ తిరుపతి,పంచాయతీ సెక్రటరీ హర్ష పాల్గొన్నారు.

# ఎన్నికలు కాగానే జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు

రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంత్రికి టియుడబ్ల్యుజె జిల్లా శాఖ వినతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సమాజంలో నాలుగో పిల్లర్‌గా ఉండే జర్నలిస్టులకు పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కాగానే ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరీ చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు హామీ ఇచ్చారు. సోమవారం పెద్దపల్లిలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్షుడు సంపత్ కుమార్, జర్నలిస్టులు మంత్రితో పాటు పెద్దపల్లి, రామగుండం ఎంఎల్‌ఎ విజయ రమణారావు, ఠాకూర్ మక్కాన్ సింగ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు తెలంగాణ ఉద్యమ కారులకు ఇస్తున్న విధంగా 250 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరీ చేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే ఆరోగ్యశ్రీతో సంబంధం లేకుండా జర్నలిస్టుల కుటుంబాలకు రూ.10లక్షల వరకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని, రైతుబీమా వలే జర్నలిస్టులకు పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అక్రిడిటేషన్ కల్గిన జర్నలిస్టులకు ఆర్‌టిసి బస్సుల్లో జిల్లా పాసులు గల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా స్టేట్ పాసులు గల జర్నలిస్టులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు 1/3 చార్జీలు తీసుకుంటున్నారని, జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్ పట్టణాల్లో ప్రెస్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించడంతో పాటు నిధులు మంజూరీ చేయాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి సానుకూలంగా స్పందించి సమాజంలో జర్నలిస్టులు వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జర్నలిస్టులు కోరినట్లుగా ఇంటిస్థలంతో పాటు ఇండ్లు మంజూరీ చేసేందుకు ఎన్నికల తర్వాత కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అలాగే ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ బాలసాని రాజయ్య, దాడుల నివారణ కమిటి, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమొగిలి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేశం, లింగమూర్తి, ఎండీ గౌస్‌పాషా, మండల శాఖ అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, జర్నలిస్టులు సామల హరికృష్ణ, జెజ్జంకి నరేష్, లక్ష్మణ్, రంజిత్ కుమార్, పి,కుమార్, జంజిరాల లక్ష్మణ్, నాగపురి తిరుపతి, చేగొండ రవికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ 56వ వార్షికోత్సవాంలో ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ కిసాన్ గల్లీ 56వ వార్షికోత్సవానికి ముధోల్ ఎంఎల్‌ఎ పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో కొన్ని ప్రధానమైన సామాజిక అంశాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అది సంకల్పం, అంకితభావం, క్రమశిక్షణ, వైవిధ్యం దిశ. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ విద్యా విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని ఆయన అన్నారు. శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యారంగంలో శిశు మందిర్ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ రెడ్డి,రాజులవార్ దిగంబర్, సదుల కృష్ణదాస్,బాజన్నొళ్ళ గంగాధర్,డాక్టర్ నాగేష్ కెమిశెట్టి,నాగనాథ్, గుజ్జులవార్ వెంకటేష్ కళాశాల ప్రిన్సిపల్ భోజన్న,వివిధ క్షేత్రాల నాయకులు, సంఘ పెద్దలు, కార్యకర్తలు, విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదు

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** పార్లమెంట్ ఎన్నికల వేళ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం కాగజ్ నగర్ పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, రాజస్వ మండలాధికారి సురేష్ తో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హాజరయ్యారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు ఎన్నికల రోజున విధులను నిర్వర్తించడంపై సూచనలు, సలహాలు చేశారు. పిఒ డైరీ, 17సి పై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజున అవసరమయ్యే కవర్‌లో సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందే ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి వివిప్యాట్‌లలో ఉండే స్లిప్‌లను ప్రత్యేక కవర్‌లో ఉంచాలన్నారు. పోలింగ్ అధికారే పోలింగ్ స్టేషన్ కి ముఖ్య అధికారి అని, పోలింగ్‌కి ముందు రోజు, పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిఒలు, ఎపిఒలకు మూడు సార్లు శిక్షణ తరగతులుంటాయని తెలిపారు. ఎన్నికలరోజు విధులపట్ల నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు విధులు సక్రమంగా నిర్వహిస్తూ ఓటరు పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే సెక్టోరియల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అలాగే వేసవి కాలంలో ఎండతీవ్రత దృష్ట్యా పోలింగ్ సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులకు తావివ్వకుండా తాగునీరు, ఫ్యాన్స్, షామిన్‌లు వంటి అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 450 మంది ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, తహశీల్దారు, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సత్రంలో అక్రమ నిర్మాణం ఆపివేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్

జిల్లా కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని కోరుతూ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని సర్దార్ సత్రంకు సంబంధించిన స్థల వివాదం కేసు హైకోర్టులో పెండింగ్ లో ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ అక్కడ కొందరు అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారని ఆరోపించారు. సత్రంలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ఆ నిర్మాణాలను తక్షణమే అపాలని, అలాగే అక్రమంగా నిర్మా ణం చేసి బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఎవరైన అద్దెకు ఇచ్చి ఉంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఆయన కోరారు. అలాగే హైకోర్టులో కేసు ఉండగా సర్దార్ సత్రం స్థలంలో బ్యాంక్ నిర్వహిస్తున్న బ్యాంక్ ఆఫ్ ఇండియాపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరారు. గతంలో జగిత్యాల మున్సిపాల్ కమిషనర్ పి.అనిల్ బాబు దృష్టికి సర్దార్ సత్రం స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నయని దృష్టికి తీసుకవెళ్ళడం జరిగిందని కాని ఇప్పటి వరకు ఆ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకొలేదని తెలిపారు. చట్టపరిధిలో పని చేయని అధికారులపై, అలాగే అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్ కోరారు.




# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి :** రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, జిల్లాలో వరి కోతల ఆదారంగా వారం రోజుల్లో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యాసంగి సీజన్‌కు సంబంధించి మూడు లక్షల మెట్రిక్ ట్రన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసమైన ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలను సిద్ధం చేశామని వివరించారు. రైతుల వద్ద నాణ్యమై న ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేశాని, తమ ధాన్యం ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జీ వి శ్యాం ప్రసాద్‌లాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సివిల్ సప్లై కార్పోరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌తోపాటు సంబందిత అధికారులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

డిఆర్‌డిఒ శేషాద్రి

**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్‌డివో శేషాద్రి ప్రారంభించారు. నిజామాబాద్ గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం పాపారావు, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్ ఎంపిపి వంగపల్లి సుమలత శ్రీనివాస్, ఏపిఎం రాకేష్, శ్రీనివాస్, సిసిలు శోభారాణి, జనార్ధన్ రెడ్డి, బాలరాజు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

